## మహిళా డెయిరీ అనుమతుల ప్రక్రియను అధికారులు త్వరగా పూర్తిచేయాలి

**-పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి**

**-హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో పరకాల మహిళా డెయిరీ ఏర్పాటుపై జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ తో కలిసి వివిధ శాఖల అధికారులు, మహిళా డెయిరీ నిర్వాహకులతో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి సమీక్ష**



పరకాల ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి జిల్లా కలెక్టర్ స్నేహ శబరిస్ తో సమావేశం

హనుమకొండ, నవంబర్ 06 (వుదయం జిల్లా ప్రతినిధి) : పరకాల మహిళా డెయిరీ ఏర్పాటుకు సంబంధించిన అన్ని అనుమతుల ప్రక్రియను అధికారులు త్వరగా పూర్తిచేయాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. గురువారం రోజున హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ తో కలిసి దామెరలో ఏర్పాటు చేస్తున్న పరకాల మహిళా డెయిరీ ఏర్పాటుకు మిగిలిన అనుమతుల ప్రక్రియ, నిర్వహణ, తదితర అంశాలపై డిఆర్డిఓ, సహకార, పశు సంవర్ధక శాఖల అధికారులతో పాటు మహిళా డెయిరీ నిర్వాహకులతో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో పరకాల మహిళా డెయిరీ ఏర్పాటుకు మిగిలిన అనుమతులు, రిజిస్ట్రేషన్, పశు సంపద, ప్రాథమిక సభ్యత్వాల నమోదు, డెయిరీ నిర్వహణ, తదితర అంశాలను ఎమ్మెల్యే, కలెక్టర్ లు అధికారులు, డెయిరీ నిర్వాహకులతో చర్చించారు. ఈ సందర్భంగా పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ మహిళా డెయిరీ కి పూర్తిస్థాయి బైలాన్ ను అధికారులు త్వరగా రూపొందించాలన్నారు. డెయిరీ ఏర్పాటుకు కావాల్సిన మౌలిక వసతులను కల్పించడంపై రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులతో మాట్లాడుతున్నట్లు పేర్కొన్నారు. మహిళా డెయిరీ కి గ్రామాల నుండి పాల సేకరణ మొదలుకొని బ్రాంచ్ మిల్క్ సెంటర్లకు, అక్కడినుండి డెయిరీకి తరలింపు, నిర్వహణకు సంబంధించిన అంశాలపై ఇప్పటికే సంఘాలలోని సభ్యులకు ములుకనూరు డెయిరీలో శిక్షణ కార్యక్రమాలను ఇప్పించినట్లు తెలిపారు. త్వరలోనే నడికూడ, పరకాల మండలాలలో బ్రాంచ్ మిల్క్ సెంటర్ లను ప్రారంభించి వాటి ద్వారా మహిళా డెయిరీ పాలు, పాల ఉత్పత్తులను విక్రయించే విధంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఒక్కో మండలంలో బీఎంసీలను ప్రారంభిస్తూ మహిళా డెయిరీని విజయవంతంగా నిర్వహించేందుకు ప్రణాళికతో సాగుతున్నట్లు పేర్కొన్నారు. మధిర కంటే పరకాల మహిళా డెయిరీ ఏర్పాటు, నిర్వహణకు పటిష్టమైన ప్రణాళికతో ముందుకెళ్తున్నట్లు చెప్పారు. పరకాల మహిళా డెయిరీని అభివృద్ధి బాటలో నడిపించేందుకు దూరదృష్టితో, నిర్దిష్టమైన ప్రణాళికలతో ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పుడు మార్కెట్లో ఉన్న ఇతర డెయిరీల ఉత్పత్తులు ఏవిధంగా విజయవంతంగా సాగుతున్నాయనే అంశాలపై అధ్యయనం కూడా చేసినట్లు పేర్కొన్నారు. సబ్సిడీపై ఎస్సీ ఎస్టీ బీసీ పాడి రైతులకు గేదెలను ఇప్పించేందుకు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తానని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ రెండు రోజుల్లో ప్రస్తుతం సభ్యత్వం ఉన్న 21 మంది ఆధార్ కార్డులు అందజేయాలని, ఫీజుబిలిటీ రిపోర్ట్ త్వరగా అందజేస్తే రిజిస్ట్రేషన్ ప్రక్రియ త్వరగా పూర్తవుతుందన్నారు. డెయిరీ నిర్వహణను సొసైటీ లోని మహిళలే నిర్వహణ బాధ్యతలు చేపడితే బాగుంటుందని, డెయిరీ ఆపరేషన్స్ లో ప్రాసెసింగ్, క్వాలిటీ చెకింగ్, తదితర అంశాలను అనుభవం ఉన్నవారితో ప్రారంభించాలన్నారు. మహిళా డెయిరీ ఏర్పాటు నేపథ్యంలో మూడు వేల యానిమల్స్ కావాల్సి ఉండగా, ఎక్కడ లభిస్తాయనే వివరాలతో కూడిన ప్రతిపాదనలు పశుసంవర్ధక శాఖ అధికారులు రెండు రోజుల్లో అందజేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా హనుమకొండ డి ఆర్ డి ఓ మేన శ్రీను, జిల్లా సహకార అధికారి సంజీవరెడ్డి, ఇతర అధికారులతో పాటు మహిళా డెయిరీ సొసైటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకుని యువకుడు మృతి



కొండపాక,నవంబర్ 06 (వుదయం ప్రతినిధి ): కొండపాక గ్రామానికి చెందిన తడకపల్లి లచ్చవ్వ తన కొడుకు ,కోడలు 15 సంవత్సరాల క్రితం చనిపోవడంతో వాళ్లకు పుట్టిన ముగ్గురు పిల్లల్లో పెద్ద మనుమరాలుకి సొంత గ్రామంలోనే దొంతరబోయిన రాజు కి ఇచ్చి పెళ్లి చేసింది, రెండో మనవరాలుకి వేరే గ్రామానికి చెందిన వ్యక్తి కి ఇచ్చి పెళ్లి చేసి మనవడు అయిన తడకపల్లి కరుణాకర్ తండ్రి యాదయ్య వయస్సు 27 సం: తో కలిసి కొండపాక గ్రామంలోనే నివాసం ఉంటుంది. ఇదిలా ఉండగా గత సంవత్సరం కరుణాకర్ ఒక ప్రైవేట్ బ్యాంకులో అప్పుచేసి ఇల్లు నిర్మించగ ప్రతి నెల కిస్తీలడబ్బులు కట్టడంకోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడని తెలిసింది, దీనికి తోడు సరైన పనులు దొరకక మనోవేదనకు గురైన కరుణాకర్ గురువారం ఉదయం తన సొంత ఇంట్లో ఫ్యాన్ కు చీరతో ఉరి వేసుకుని చనిపోయినట్టు తెలిసింది. అంతకు ముందు రోజు జ్వరం వస్తుందివెళ్లి అదే గ్రామంలో ఉంటున్న పెద్ద మనవరాలు ఇంటి వద్ద రాత్రి పడుకుని గురువారం ఉదయం తన సొంత ఇంటికి వచ్చిన తడకపల్లి లచ్చవ్వ కు మనవడు కరుణాకర్ ఉరి వేసుకుని చనిపోయి కనపడ్డాడు. మృతుని అక్క దొంతరబోయిన జ్యోతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు కుకునూరుపల్లి ఎస్సై శ్రీనివాస్ తెలిపారు

## సిపిఐ శతజయంతి ఉత్సవాలు ఘనంగా జరపాలి: చాడ వెంకటరెడ్డి




హుస్నాబాద్ ,నవంబర్ 06 (వుదయం ప్రతినిధి ):సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లో సిపిఐ పార్టీ కార్యాలయం విలేకరుల సమావేశం నిర్వహించారు ఉద్యమాలతోపోరాటాలతో పుట్టుకొచ్చిన భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఈ ఏడాది డిసెంబర్ 26తో వందేళ్లు పూర్తి చేసుకోనున్న సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా పార్టీ శతజయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని సిపిఐ జాతీయ మాజీ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి పిలుపునిచ్చారు.హుస్నాబాద్ పట్టణంలోని అనభేరి%-%సింగిరెడ్డి అమరుల భవన్‌లో గురువారం జరిగిన సిపిఐ నియోజకవర్గ జిల్లా కార్యవర్గ, కౌన్సిల్ సభ్యుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశానికి హన్మకొండ జిల్లా సిపిఐ కార్యదర్శి కర్రె భిక్షపతి అధ్యక్షత వహించారు.వెంకటరెడ్డి మాట్లాడుతూ...1925 డిసెంబర్ 26న సిపిఐ ఆవిర్భవించిందని... రాబోయే డిసెంబర్ 26తో వందేళ్లు పూర్తవుతున్న సందర్భంగా గ్రామాలు, వాడల వారీగా ఎర్రజెండాలు ఎగురవేస్తూ, పార్టీ పోరాట చరిత్రను ప్రజలకు తెలియజేయాలని పిలుపునిచ్చారు. ప్రజా ఉద్యమాలు, పోరాటాలు, అమరవీరుల త్యాగాలతో నిర్మితమైన సిపిఐ యొక్క మహోజ్వల చరిత్రను నేటి తరానికి చేరవేయడం పార్టీ బాధ్యత అని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన అన్ని శాఖల్లో ఎర్రజెండాలు ఎగురవేస్తూ ర్యాలీలు, సభలు, సెమినార్లు, జనసేవాదళ్ క్యాంపులు నిర్వహించాలని, రాష్ట్ర పార్టీ తరఫున నిర్వహించే జాతలను విజయవంతం చేయాలని సూచించారు.సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కల్లపల్లి శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ...దేశంలో మతోన్మాదాన్ని పెంచేందుకు బీజేపీ ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. ఈ పరిస్థితుల్లో సిపిఐ శతజయంతి సందర్భంగా మావోయిస్టు పార్టీతో సహా ఎర్రజెండా పార్టీలు ఐక్యంగా దేశాన్ని మతోన్మాదరహిత లౌకిక భారతంగా మలచే దిశగా కృషి చేయాలని అన్నారు.సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కళవేని శంకర్, కరీంనగర్ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్, సిద్దిపేట జిల్లా సహాయ కార్యదర్శి గడిపె మల్లేశ్, రాష్ట్ర సమితి సభ్యులు కనుకుట్ల శంకర్, ఆదరి శ్రీనివాస్, హుస్నాబాద్ నాయకులు జాగీర్ సత్యనారాయణ, నాగేల్లి లక్ష్మారెడ్డి, వెల్పుల శ్రీనివాస్, బత్తుల బాబు, లంకదాసరి కళ్యాణ్, ఆదరి రమేష్, ఉట్కూరి రాములు, కర్రె లక్ష్మణ్, గూడెం లక్ష్మి, చాడ శ్రీదర్ రెడ్డి, మంచాల రమాదేవి, గూడ పద్మ, తెరాల సత్యనారాయణ, అందె స్వామి, బుడిద సదాశివ, అయిలేని సంజీవరెడ్డి, జనగాం రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ జగరుకత్ దివస్

**విద్యార్థులకు సైబర్ మోసాల పట్ల అవగాహన ఎస్సై ఉదయ్ కుమార్**



ధర్మపురి నవంబర్ 06(వుదయం విలేకరి):సైబర్ జాగరుకత్ దివస్ సందర్భంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు గురువారం ఎస్సై ఉదయ్ కుమార్ఆధ్వర్యంలో ధర్మపురి తెలంగాణ మైనారిటీ జూనియర్ కళాశాలలో సైబర్ నేరాల పట్ల విద్యార్థులకు అవగా హన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు సోషల్ మీడియా వినియోగం, సైబర్ మోసాలు,నకిలీ ఐపిఓ మోసాలు,నకిలీ ట్రేడింగ్ ప్లాట్ఫామ్ మోసాలు,పార్ట్ టైం జాబ్ మోసా లు,వయోవృద్ధు లపై జరిగే మోసా లు,డిజిటల్ అరెస్టులు,ఏపికె ఫైల్ మోసాలు,ఇన్సూరెన్స్ మోసాలు, డీప్ ఫేక్ ఫొటోస్ వంటి అంశాలపై అవగాహన కల్పించారు.ఈ కార్య క్రమంలో కళాశాల ప్రిన్సిపల్, సిబ్బంది, విద్యార్థులు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వేసవికాలంలో నిరంతర విద్యుత్ సరఫరా

**-జిల్లా విద్యుత్ అధికారి బి సుదర్శనం**



కోరుట్ల నవంబర్ 06 (వుదయం ప్రతినిధి) వేసవికాలంలో వినియోగదారులకు నిరంతర విద్యుత్ సరఫరా చేయాలనే సంకల్పంతో నూతనంగా విద్యుత్ సబ్ స్టేషన్లు ఏర్పాటు చేస్తున్నట్లు జగిత్యాల జిల్లా విద్యుత్ అధికారి బి సుదర్శనం అన్నారు కోరుట్ల పట్టణంలోని కల్లూర్ రోడ్ లో ఉన్న 33/11కేవీ సబ్ స్టేషన్ లో భవిష్యత్తు అవసరాల దృష్ట్యా నూతన 8ఎంవీఏ సామర్థ్యం గల విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ను జిల్లా విద్యుత్ అధికారి బి సుదర్శనం గురువారం ప్రారంభించారు ఈసందర్భంగా ఎస్ఇ సుదర్శనం మాట్లాడుతూ ఇందుకు గాను ఏర్పాట్లు కొరకు విద్యుత్ శాఖ సుమారు రూపాయలు 95 లక్షలు వెచ్చించిందని తెలిపారు దీంతో రాబోయే వేసవికాలంలో నిరంతర విద్యుత్ సరఫరా చేయడంతో అంతరాయాలు లేని విద్యుత్ అందించడం సులభతరం అవుతుందని వెల్లడించారు ఈకార్యక్రమంలో మెట్ పల్లి డివిజన్ ఇంజనీర్ మధుసూదన్ జగిత్యాల టెక్నికల్ డివిజనల్ ఇంజనీర్ గంగారాం ఎంఆర్ టీ డివిజన్ ఇంజనీర్ గోపికృష్ణ కోరుట్ల ఏడీఇ బిప్పరాతి రఘుపతి ఏఇ సల్వాజి శ్యామ్ సిబ్బంది పాల్గొన్నారు

## జర్నలిస్టుల సమస్యలను విస్మరిస్తే ఆందోళన బాట తప్పదు

**-టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సమావేశం**



జగిత్యాల నవంబర్ 06 (వుదయం ప్రతినిధి) గత ప్రభుత్వం మాదిరిగానే ప్రస్తుత ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలను విస్మరిస్తే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన బాట తప్పదని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) స్పష్టం చేసింది గురువారం శంకర్ పల్లి మండలంలోని పొద్దటూరులో ప్రగతి రిసార్ట్స్ లో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కే విరాహత్ అలీ అధ్యక్షతన జరిగిన రాష్ట్ర విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశంలో జర్నలిస్టుల ప్రధాన సమస్యలు వాటి పరిష్కారంలో ప్రభుత్వం నుండి జరుగుతున్న జాప్యంపై కార్యవర్గం సుదీర్ఘంగా చర్చించింది ప్రస్తుత ప్రభుత్వం అధికారాన్ని చేపట్టి దాదాపు రెండేళ్లు కావస్తున్నా జర్నలిస్టుల సమస్యల పరిష్కారంపై దృష్టి సారించక పోవడం విచారకరమని అభిప్రాయపడ్డారు గత ప్రభుత్వం ఇలాంటి వైఖరినే అనుసరిస్తే గల్లీ నుండి ఢిల్లీ దాక తమ సంఘం లెక్కలేనన్ని ఉద్యమాలు చేపట్టిన విషయాన్ని గుర్తు చేసింది జర్నలిస్టుల ప్రధాన సమస్యలైన ఇంటి స్థలాలు ఆరోగ్య పథకం అక్రిడిటేషన్ కార్డుల జారీ ప్రక్రియను వీలైనంత తొందరలో పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ అంశంపై ఐజేయు జాతీయ అధ్యక్షులు మీడియా అకాడమీ చైర్మన్ కే శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సానుకూలంగా ఉందన్నారు ఇప్పటికే ఉన్నత స్థాయి సమావేశాలు నిర్వహించి సమస్యల పరిష్కారానికి చర్చించినట్లు ఆయన స్పష్టం చేశారు ఫిబ్రవరి మాసం మొదటి వారంలో విజయవాడలో జరగనున్న ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ (ఐజేయు) జాతీయ ప్లీనరీ ని విజయవంతం చేసేందుకు సన్నాహాలు ప్రారంభమైనట్లు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు ఈ ప్లీనరీ సందర్భంలో జనవరి మాసంలో రాష్ట్రంలో హైదరాబాద్ వరంగల్ కరీంనగర్ కేంద్రాల్లో సదస్సులు నిర్వహించేందుకు సమావేశం నిర్ణయించింది మహా సభలు పెండింగులో ఉన్న జిల్లాల్లో జనవరి మొదటి వారంలోపు వాటిని పూర్తి చేయాలని నిర్ణయించారు యూనియన్ నియమించిన ఆయా సబ్ కమిటీ ల సమావేశాలను త్వరలో నిర్వహించాలని సమావేశం నిర్ణయించింది ఇటీవల జరిగిన హైదరాబాద్ ప్రెస్ క్లబ్ కార్యవర్గ ఎన్నికల్లో ఫ్రెండ్స్ ప్యానెల్ కు మద్దతు పలికి ప్యానెల్ గెలుపు కోసం శ్రమించిన రాష్ట్ర అధ్యక్షులు కే విరాహత్ అలీతో పాటు ఇతర నాయకులను కార్యవర్గం అభినందించింది అలాగే ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గానికి సమావేశం శుభాకాంక్షలు తెలిపింది గత కార్యవర్గ సమావేశం తర్వాత యూనియన్ చేపట్టిన వివిధ కార్యక్రమాలపై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే రాంనారాయణ నివేదిక సమర్పించారు ఇటీవలి కాలంలో రాష్ట్రంలో అకాల మరణం చెందిన 16 మంది జర్నలిస్టులకు సమావేశం నివాళి అర్పిస్తూ సంతాప సూచికగా మౌనం పాటించింది రాష్ట్ర విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశానికి ఆథిత్యం ఇచ్చిన రంగారెడ్డి జిల్లా శాఖకు కృతజ్ఞ తలు తెలిపారు ఈ సమావేశంలో ఐజేయు జాతీయ మాజీ అధ్యక్షులు స్టీరింగ్ కమిటీ సభ్యులు దేవులపల్లి అమర్ ఎంఏ మాజీద్ జాతీయ కార్యదర్శి వై నరేందర్ రెడ్డి జాతీయ కార్యవర్గ సభ్యులు కల్లూరి సత్యనారాయణ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి సంపత్ కుమార్ గాడిపల్లి మధు గౌడ్ కార్యదర్శులు కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి జి మధు గౌడ్ కోశాధికారి మోతె వెంకట్ రెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జె సురేందర్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు చీటి శ్రీనివాస రావు ప్రధాన కార్యదర్శి సంపూర్ణాచారి రాష్ట్ర చిన్న మధ్య తరగతి పత్రికల సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు

## జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం ఖాయం

**- సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య**



హుస్నాబాద్,నవంబర్ 06 (వుదయం ప్రతినిధి ):హుస్నాబాద్,జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం ఖాయం అని హుస్నాబాద్ సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య అన్నారు.రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు, బొలిశెట్టి శివయ్య కాంగ్రెస్ నాయకులతో కలిసి బుధవారం యూసుఫ్‌గూడ డివిజన్‌లోని శ్రీకృష్ణ నగర్‌లో డోర్ టు డోర్ ప్రచారం నిర్వహించారు.ప్రచారంలో ఇంటింటికీ తిరుగుతూ ప్రజలతో ఆప్యాయంగా మాట్లాడి, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి కట్టుబడి అమలు చేస్తున్న పథకాల వివరాలు తెలియజేశారు. నవీన్ యాదవ్‌ను గెలిపించి ప్రజా పాలనకు మద్దతు ఇవ్వాలని అయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ ఎగ్గిడి ఐలయ్య, హుస్నాబాద్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు వల్లపు రాజు, పున్న సది%-%లావణ్య, సింగిల్ విండో డైరెక్టర్లు కల్లెపల్లి వెంకటస్వామి, బండి కుమార్, పుదరి శ్రీనివాస్, వల్లపు పరశరాములు తదితరులు పాల్గొన్నారు.

## పాస్టర్ల వృత్తి ఎంతో పవిత్రమైనది దైవజనులు హనుమంతరావు



మంథని,నవంబర్ 06 (వుదయం ప్రతినిధి ): దేవుని సేవ చేసే పాస్టర్ల వృత్తి ఎంతో పవిత్రమైనదని హైదరాబాద్ నుండి వచ్చిన దైవజనులు హనుమంతరావు అన్నారు. గురువారం హైదరాబాద్ నుండి వచ్చిన దైవజనులు హనుమంతరావుమంథని పట్టణంలోని సీయోను ప్రార్థన మందిరంలో మూడు రోజులు జరిగిన బైబిల్ శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ దేవుని సేవ చేసే పాస్టర్ల వృత్తి ఎంతో పవిత్రమైనదని ఆయన కొనియాడారు. సమాజంలో శాంతిని నెలకొల్పుతూ ఆధ్యాత్మిక చింతన వైపు అనేకులను నడిపిస్తూ నిరంతరం ప్రార్థనలు చేస్తూ బైబిల్ చదువుతూ ఎంతో ప్రశాంతమైన జీవితాన్ని పాస్టర్లు కలిగి ఉంటారని ఆయన పేర్కొన్నారు. సంఘంలో సమాజంలో శాంతి కోసం పాస్టర్లు నిత్యం ప్రార్ధన చేయాలని అధికారుల కోసం ప్రజా ప్రతినిధుల కోసం ప్రార్థనలో జ్ఞాపకం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మంథని సీయోను సంఘ పాస్టర్లు దూడ మహేష్ అజ్మీరా దయా రాజు, సుందిళ్ల ఆహారోన్, పులిగంటి మధుకర్, సుందిళ్ల సురేష్, మంథని మార్క్ సంఘ పెద్దలు అంకరి కుమార్, మంథని ప్రసాద్ అందే రమేష్ ఎంకే జోసఫ్ రామగిరి కుమార్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చర్యలు



మహబూబ్ నగర్ నవంబర్ 06 (వుదయం ప్రతినిధి)జిల్లాలోని ఎస్. సి., ఎస్. టి. అట్రాసిటీ కేసులలో బాధితులకు తత్వరా న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. గురువారం కలెక్టర్ కార్యాలయం వి.సి.కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో ఎస్.పి.డి జానకి తో కలిసి జిల్లా అధికారులు, జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులతో గత సమావేశం నుండి ఈ సమావేశం వరకు కేసుల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ప్రతి నెల చివరన నిర్వహించే పౌర హక్కుల దినోత్సవం ను మొక్కుబడిగా కాకుండా విస్తృత ప్రచారం గావించి నిర్వహించాలని సభ్యులు కోరారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సభ్యులు కోరిన విధంగా వారి సూచనలు,సలహాలతో ప్రతి నెల 30వ తేదీన పౌర హక్కుల దినోత్సవం ను సమర్థవంతంగా రెవెన్యూ,పోలీస్ అధికారుల సమన్వయంతో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్,అదనపు ఎస్.పి.రత్నం,డి. ఎస్.పి.వెంకటేశ్వర్లు,ఆర్.డి.ఓ నవీన్,షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారిణి డి.సునీత,పరిశ్రమల శాఖ జి. ఎం.యాదయ్య,జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కె.జనార్ధన్,విజిలెన్స్,మానిటరింగ్ కమిటీ సభ్యులు కె.లక్ష్మణ్,రవీంద్ర బాబు,చంద్ర శేఖర్,బాలయ్య,మోహన్ లాల్,వివిధ శాఖల తదితరులు పాల్గొన్నారు.

## కాలువ పనులు పూర్తి చేయాలి

**- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి చాడ లేఖ**



హుస్నాబాద్ ,నవంబర్ 06 (వుదయం ప్రతినిధి ):హుస్నాబాద్, ఇటీవల మొంథా తుఫాన్ కారణంగా తెగిపోయిన వరద కాలువలను తక్షణం మరమ్మతు చేయడంతోపాటు, చిగురుమామిడి మండలం నుండి భీమదేవరపల్లి మండలం వరకు ప్యాకేజీ 3లో పెండింగ్‌లో ఉన్న కాలువ పనులను పూర్తి చేయాలని సిపిఐ జాతీయ మాజీ కార్యవర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి లేఖ రాశారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలు, తుఫాన్ ప్రభావంతో వరద కాలువలు దెబ్బతిని రైతులు తీవ్ర నష్టాలు చవిచూశారని లేకలో చాడ తెలిపారు. శ్రీరాం సాగర్ ప్రాజెక్టు వరద కాలువ ద్వారా సాగునీరు అందించే ప్యాకేజీ 3 పనులు నిధుల కొరత కారణంగా నిలిచిపోయాయని, భూ సేకరణ కోసం రూ.67 కోట్ల రూపాయలు అవసరమని గుర్తుచేశారు.ఇందుర్తి కెనాల్ నుండి భీమదేవరపల్లి మండలంలోని గ్రామాల వరకు సాగిన కాలువ పనుల్లో సూపర్‌స్ట్రక్చర్లు, బ్రిడ్జీలు, కల్వర్టులు వరదల వల్ల దెబ్బతిన్నాయని, వాటి పునర్నిర్మాణానికి ప్రతిపాదనలు పంపినట్టు తెలిపారు. రైతులు వేసిన పంటలు వరదలతో కొట్టుకుపోయి, ఇసుకమేటలు ఏర్పడడంతో తీవ్ర నష్టం జరిగిందని పేర్కొన్నారు.కాలువ పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని, భూ సేకరణకు మొత్తం రూ.67 కోట్లు విడుదల చేయాలని, మిగిలిన రూ.42 కోట్లకు టెండర్లు పిలవాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని చాడ వెంకటరెడ్డి లేఖలో కోరారు.

## బీసీ రిజర్వేషన్లు సాధించేదాకా పోరాటం ఆగదు

**- బీసీ జేఏసీ చైర్మన్ దాసరి ఉష**

**-పెద్దపల్లి జిల్లా బీసీ జేఏసీ చైర్మన్ దాసరి ఉష,**



పెద్దపల్లి ,నవంబర్ 06 (వుదయం ప్రతినిధి ):రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాలైన బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించడమే లక్ష్యంగా చేపట్టిన ఉద్యమం పట్ల పెద్దపల్లి జిల్లా బీసీ జేఏసీ చైర్మన్ దాసరి ఉష తన దృఢ సంకల్పాన్ని వ్యక్తం చేశారు. బీసీ మౌన దీక్షతోపాటు పెద్దపల్లి జిల్లా బీసీ జేఏసీ నూతన కమిటీ నియామకం సందర్భంగా గురువారం పట్టణంలోని అమర్ నగర్ చౌరస్తా వద్ద మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, అనంతరం మౌన దీక్ష చేపట్టారు.ఈ సందర్భంగా దాసరి ఉష మాట్లాడుతూ బీసీలందరూ అంతర్గతంగా తమ బలాన్ని గుర్తించుకుని,ఐక్యతను చాటాలని, ఒక్కతాటి మీదకి వచ్చి గల్లీల నుంచి ఢిల్లీ వరకు తమ గొంతును బలంగా వినిపించాలని పిలుపునిచ్చారు.42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం రాజకీయ ఒత్తిడి పెంచాల్సిన ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు.కొందరు తమ హక్కులను కాలరాసేందుకు,ఎన్నికల టిక్కెట్లు లేదా చిన్న ప్రయోజనాల పేరిట ఐక్యతను విచ్ఛిన్నం చేయాలని చూస్తున్నారని విమర్శించారు.బీసీలు అందరూ మేల్కొని, తమ హక్కులైన 42 శాతం రిజర్వేషన్లను తామే సాధించుకునే శక్తిని నిరూపించాలని ఉద్బోధించారు.ఈ ఉద్యమాన్ని గ్రామ,గల్లీ స్థాయి నుంచి ప్రతి గడపకూ తీసుకువెళ్లేందుకుగాను, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా నల్లవెల్లి శంకర్,జిల్లా మహిళా కన్వీనర్ గా సిరవేన స్వప్న,జిల్లా కన్వీనర్లుగా సలేంద్ర కొమరయ్య యాదవ్, బోల్లం భూమేష్, గుడ్ల సమ్మయ్య,మీడియా ఇన్చార్జిగా అబ్దుల్ మాలిక్ ను నియమించినట్లు ప్రకటించారు. ఈ మేరకు వారికి దాసరి ఉష నియమాక పత్రాలను అందజేశారు.రిజర్వేషన్ల లక్ష్యం నెరవేరే వరకు ఈ పోరాటం కొనసాగుతుందని ఆమె స్పష్టం చేశారు. ఈ మౌన దీక్షకు జిల్లా దళిత సంఘాల నాయకులు కూడా పూర్తి మద్దతు ప్రకటించారు.

# రేడియేషన్ భయం అవసరం లేదు...

### ఎన్ పీ డీ సీ ఎల్ జగిత్యాల ఎస్ఇ బి సుదర్శనం





కోరుట్ల నవంబర్ 06 (వుదయం ప్రతినిధి) విద్యుత్ సబ్ స్టేషన్ల వలన రేడియేషన్ ఉత్పత్తి కాదని ప్రజలకు వినియోగదారులకు రైతుల ఆరోగ్యానికి ఎలాంటి హాని ఉండదని ఎన్ పీ డీ సీ ఎల్ జగిత్యాల ఎస్ఇ బి సుదర్శనం అన్నారు ఇటీవల కథలాపూర్ శివారులో నిర్మాణంలో ఉన్న టీజీ ట్రాన్స్ కో 220/132కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ పనులపై కొందరు చేసిన ఆందోళనలకు స్పందించిన ఎస్ఇ సుదర్శనం సబ్ స్టేషన్ నిర్మించాల్సిన స్థలాన్ని గురువారం పరిశీలించారు ఈసందర్భంగా ఎస్ఇ సుదర్శనం మాట్లాడుతూ విద్యుత్ సబ్ స్టేషన్ల వలన ఎలాంటి రేడియేషన్ ఉత్పత్తి కాదని ప్రజలకు వినియోగదారులకు రైతుల ఆరోగ్యానికి ఎలాంటి హాని ఉండదని తెలిపారు విద్యుత్ ప్రసార వ్యవస్థల్లో ఉండే మాగ్నెటిక్ ఫీల్డ్ స్థాయులు అంతర్జాతీయ ప్రమాణాలకు పూర్తిగా లోబడి ఉంటాయని రేడియేషన్ అనేది పూర్తిగా అపోహ మాత్రమేనని వెల్లడించారు ఈ సబ్ స్టేషన్ నిర్మాణం పూర్తయిన తరువాత రుద్రంగి కథలాపూర్ మేడిపల్లి భీమారం కోరుట్ల మండలాల పరిధిలోని గ్రామాలకు పట్టణాలకు రైతాంగానికి స్థిరమైన విద్యుత్ సరఫరా లభిస్తుందని ఎస్ఇ సుదర్శనం వివరించారు అంబారిపేట సబ్ స్టేషన్ పరిధిలో పోతారం గ్రామానికి నూతన 11కేవీ బ్రేకర్ ఎన్ పీ డీ సీ ఎల్ ఎస్ఇ బి సుదర్శనం ప్రారంభించారు

# సైబర్ మోసాలపై ప్రజల్లో అవగాహన...

### ఉదయం వాకింగ్ చేసే ప్రజలను కలుసుకుని సూచనలు చేసిన పోలీస్ అధికారులు...



జగిత్యాల నవంబర్ 06 (వుదయం ప్రతినిధి) ప్రజల్లో సైబర్ భద్రతపై చైతన్యం కల్పించాలన్న జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ శాఖ ప్రజల్లో సైబర్ నేరాలపై అవగాహన కల్పించే దిశగా విస్తృత కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది ఇందులో బాగంగా వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో పోలీసులు ఉదయం వాకింగ్ చేసే ప్రజలను కలుసుకుని సైబర్ మోసాల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు ఈ క్రమంలో ఉదయం వాకింగ్‌కు వచ్చే ప్రజలను పోలీసులు ప్రత్యక్షంగా కలుసుకుని సైబర్ మోసాల నుండి రక్షించుకునే విధానాలపై వివరించారు ప్రజలు ఆన్ లైన్ లో ఆర్థిక లావాదేవీలు చేయడం షాపింగ్ ట్రేడింగ్ సోషల్ మీడియా ఉపయోగించడం వంటి సందర్భాల్లో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు ప్రస్తుతం సైబర్ మోసగాళ్లు పలు రకాలుగా ప్రజలను మోసం చేస్తున్నారని ఫోన్ కాల్స్ ఫేక్ వెబ్‌సైట్లు సోషల్ మీడియా లింక్స్ ఆన్ లైన్ ఇన్వెస్ట్‌మెంట్స్ ద్వారా వ్యక్తి గత వివరాలు దొంగిలించి ఖాతాల్లో నుంచి డబ్బు తీసుకుంటున్నారని తెలిపారుసైబర్ మోసల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలిఅనుమానాస్పద లింక్స్‌పై క్లిక్ చేయరాదు బ్యాంకు వివరాలు ఓటిపి ఆధార్ పాన్ నంబర్ వంటి వ్యక్తి గత సమాచారాన్ని ఎవరికీ ఇవ్వరాదు ఏదైనా అనుమానం కలిగితే వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930 కు కాల్ చేయాలి లేదా వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు

# జోరు మీద ఉన్న కాంగ్రెస్ ప్రచారం...



మెట్ పల్లి నవంబర్ 06 (వుదయం విలేఖరి) టిపిసిసి డెలిగేట్ మెంబర్ కల్వకుంట్ల సుజీత్ రావు ఆదేశాల మేరకు జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ఘన విజయం సాధించాలని ఆకాంక్షిస్తూ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు హిమాంగూడ లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు చేతి గుర్తు పై ఓటు వేసి నవీన్ యాదవ్ ను గెలిపించాలని కోరారు అనంతరం పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ప్రజలు అభివృద్ధి ప్రజాసేవ పట్ల కట్టుబాటున్న నాయకుడిగా నవీన్ యాదవ్ ను గుర్తించారని ఆయనను విశ్వసించి గెలిపిస్తారని ధీమా వ్యక్తం చేశారు నవీన్ యాదవ్ విజయం నియోజకవర్గ అభివృద్ధికి కొత్త ఊపును ఇస్తుందని పేర్కొన్నారు తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకత్వంపై గట్టి విశ్వాసం ఉంచారని ఆ నమ్మకం ఈ ఎన్నికల్లో ఓట్ల రూపంలో ప్రతిబింబిస్తుందని తెలిపారు నవీన్ యాదవ్ విజయం ఆ ప్రజా విశ్వాసానికి నిదర్శనంగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాకిటి సత్యం రెడ్డి మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబోద్దీన్ పాషా సేవాదళ్ ప్రధాన కార్యదర్శి అందే మారుతి కాంగ్రెస్ సీనియర్ నాయకులు కోరే రాజకుమార్ మహమ్మద్ జాఫర్ రాజేందర్ రాజేష్ సాయిబుద్దీన్ సమీర్ తదితరులు పాల్గొన్నారు

# పుట్టినరోజు రక్తదానం... మరొకరికి ప్రాణదానం...



మెట్ పల్లి నవంబర్ 06 (వుదయం విలేఖరి) అన్ని దానాల కంటే అన్నదానం గొప్పది అన్నదానం కొన్న రక్తదానం గొప్పది అన్నదానం చేస్తే ఒక పూట కడుపు నిండుతుంది అదే రక్తదానం చేస్తే మనిషికి పునర్జన్మను ఇస్తుంది సామాజిక సేవకుడు యువ నాయకుడు బీజేవైఎం జగిత్యాల జిల్లా కార్యదర్శి శాశ్వత రక్తదాత గోపన వేణి రమేష్ యాదవ్ తన పుట్టినరోజు సందర్భంగా రక్తదానం చేసి ఆదర్శంగా నిలుస్తున్నారు కోరుట్ల పట్టణ శివ సాయి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న అనసూయ అనే మహిళకు అత్యవసరంగా ఓ పాజిటివ్ రక్తం అవసరమని రక్తదాతల అనుసంధానకర్త ఉదయ్ కుమార్ కి సమాచారం తెలుపగా భయం జగిత్యాల జిల్లా కార్యదర్శి రమేష్ యాదవ్ ని సంప్రదించగా రమేష్ యాదవ్ వెంటనే స్పందించి బ్లడ్ బ్యాంకు కు వెళ్లి రక్తం ఇవ్వడం జరిగింది రమేష్ యాదవ్ తన పుట్టినరోజున రక్తదానం చేయడం చాలా సంతోషంగా ఉందని ఈ అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలిపారు పుట్టినరోజున అత్యవసర సమయంలో రక్తదానం చేసిన రమేష్ యాదవ్ ని బ్లడ్ బ్యాంక్ సిబ్బంది సన్మానించి అభినందించారు

# జగిత్యాల పట్టణ నడిబొడ్డున 20 గుంటల స్థలం ఆక్రమణ...

### సర్వేనెంబర్ 138 లో ఆక్రమణ కు గురైన ప్రభుత్వ స్థలాన్ని కాపాడండి...
### ముఖ్యమంత్రికి లేఖ రాసిన 35 వ వార్డు మాజీ కౌన్సిలర్ హనుమాండ్ల జయశ్రీ



జగిత్యాల నవంబర్ 06 (వుదయం ప్రతినిధి) జగిత్యాల పట్టణంలో 1952 సంవత్సరంలో మున్సిపాలిటీగా ఆవిర్భవించింది అదే సంవత్సరంలో పట్టణంలో పెట్రోల్ డీజిల్ కిరోసిన్ అమ్మకాలు జరపటానికి ఎటువంటి కంపెనీలు లేవు అట్టి సందర్భంలో దారం వీర మల్లయ్య కంపెనీ పెట్టుటకు ముందుకు వచ్చిన సందర్భంలో మున్సిపాలిటీ వారు 138 సర్వే నెంబర్లో గల 20 గుంటల స్థలాన్ని కేటాయించినట్లు తెలుస్తోంది 1953 - 54 కాస్రా పహానిలో జగిత్యాల మున్సిపాలిటీ పట్టాదారుడి కాలంలో దారం వీర మల్లయ్య అనుభవదారుడి కాలంలో చూపారు 1958 - 59 పహానిలో మాత్రం దారం వీర మల్లయ్య పట్టాదారునిగా చెప్పారు కిబాల ద్వారా వచ్చినట్లు పట్టాదారు కాలంలో పేర్కొన్నారు 1958 – 59 సంవత్సరంలో పహానిలో సర్వేనెంబర్ 138 2 డివిజన్ గా చేశారు సర్వేనెంబర్ 138/అ డివిజన్లో 13.19 ఎకరాల భూమిని మున్సిపల్ లోకల్ ఫండ్ యజమానిగా 138/ఆ డివిజన్లో దారం వీర మల్లయ్య 25 గుంటల భూమికి పట్టాదారునుగా చూపారు తర్వాత 1976 – 77 సంవత్సరం పహానిలో దారం వీర మల్లయ్య కు 20 గుంటల స్థలం ఉన్నట్లు చూపారు 1975 సంవత్సరంలో దారం వీర మల్లయ్య చనిపోవడంతో వారి వారసుల పేర్లు 1976 – 77 సంవత్సరం పహానిలో పట్టాదారు కాలంలో వ్రాయడం జరిగింది 1952 సంవత్సరంలో కిబాల ద్వారా మున్సిపాలిటీ వద్ద 2000 రూపాయలకు స్థలాన్ని కొనుగోలు చేసినట్లు చెబుతున్న కిబాలాను పరిశీలిస్తే 1952 సంవత్సరంలో అధికారులు సంతకాలు చేసి జారీ చేసినట్లు ఉండగా పత్రాలు 1958 లో జారీ చేసినట్లు ఉండటం వలన వలు అనుమానాలకు తావిస్తోంది కూడా దారం వీర మల్లయ్య చనిపోయిన తర్వాత అంటే 1975 తర్వాత బయటకు వచ్చినట్లు తెలుస్తోంది ఎందుకంటే పెట్రోల్ డీజిల్ కిరోసిన్ బర్మాషేల్ కంపెనీ వారి భూమిపై యజమాన్య హక్కును నిరూపించు పత్రంలను సమర్పించవలసినది కోరినప్పుడు ఈ భూమికి పురపాలక సంఘం వద్ద నుండి ఫైల్ నెంబర్ 315 తేదీ 2 7 1952 ద్వారా కొన్నట్టుగా దరఖాస్తు మాత్రమే ఇచ్చారు కానీ ఏ విధమైన పత్రాలు సమర్పించలేదని తెలిసింది తిరిగి 1964 సంవత్సరంలో దుకాణ సముదాయాలు నిర్మాణ కొరకు మున్సిపల్ వారికి పర్మిషన్ కొరకు దరఖాస్తు పెట్టుకోగా అభ్యంతరాలు రాయడంతో పురపాలక సంఘం వారు కమిటీ వేయగా కమిటీ విచారణ జరిపి 23 7 1964 నిర్మాణ ఉత్తర్వులను నిలుపుదల చేయాలని ఉత్తర్వులు జారీ చేశారని తెలిసింది కానీ ఉత్తర్వులను బేకాదారు చేసి అక్రమంగా దుకాణ సముదాయాలను నిర్మించాలని తెలిసింది 1964 సంవత్సరంలో భూమిపై యాజమాన్య హక్కు గురించి వివాదం తలెత్తగా ఎటువంటి ఆధారాలు చూపించని దారం వీర మల్లయ్య దాదాపు 25 సంవత్సరాల తర్వాత మున్సిపాలిటీ వారు యాజమాన్య హక్కుల పైన 1984లో తిరిగి 1989లో వివాదాలు తలెత్తగా ఓ ఎస్ నెంబర్ 4/84/1989 సంవత్సరం కోర్టులో వివాదం పరిసమాప్తి చేయుట కొరకు విభాలను తెరమీదకి తెచ్చి కోర్టులో ప్రవేశపెట్టినట్లు తెలుస్తుంది తిరిగి మున్సిపల్ కౌన్సిల్ 30 10 2024న పెట్రోల్ బంకు స్థలాన్ని తిరిగి స్వాధీనం చేసుకోవాలని తీర్మానం నెంబర్ 140/2004 ద్వారా ఏకగ్రీవ తీర్మానం చేయడం జరిగింది దీంతో మున్సిపల్ వారసులనే అక్రమ దారులకు నోటీసులు పంపగా తిరిగి వారు హైకోర్టును ఆశ్రయించి రైట్ పిటిషన్ నెంబర్ 1840 ఆఫ్ 2004 1623 2604 అండ్ 18298 ఆఫ్ 2005 వేయగా హైకోర్టు వీటన్నింటినీ కలిపి తేదీ 16 10 2008 రోజున అన్ని అంశాల పైన విచారణ చేసి ఆక్రమణదారులు సర్వేనెంబర్ 138 లోని 20 గుంటలు స్వాధీనంలో ఉన్నప్పటికీ యజమానియాకు హక్కులు ధ్రువీకరించుకోలేకపోవటంతో యాజమాన్య హక్కులకు సంబంధించి ఇరువార్కాలు అక్రమదారులుగా మున్సిపాలిటీ వారు యాజమాన్యకు హక్కులను తేల్చుకొనుటకు సివిల్ కోర్టుకు వెళ్లాలని ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది ఇట్టి తీర్పును హైకోర్టు సింగిల్ బెంచ్ జడ్జి ఇవ్వగా తిరిగి అక్రమదారులు డివిజన్ బెంచ్ కు ఆశ్రయించగా 16 12 2008 రోజున అక్రమదారులను పట్టాదారులుగా గుర్తించలేమని మున్సిపల్ అక్రమదారుల దిగువన సివిల్ కోర్టులో యాజమాన్యం హక్కులను నిరూపించుకోవాలని తేల్చి చెప్పగా ఇరువురు ఇంతవరకు యాజమాన్య హక్కుల నిరూపణ కొరకు కోర్టును ఆశ్రయించకపోవడం మున్సిపల్ అధికారులు పట్టణానికి నడిబొడ్డున ఉన్న 20 గుంటల స్థలంలో కేవలం నాలుగు గుంటల స్థలంలో బంకు నడుపుతూ మిగిలిన స్థలం 16 గుంటలలో దుకాణ సముదాయాలను నిర్మించి వాటికి ఇంటి నెంబర్లు కేటాయించి పన్ను వసూలు చేయడం వీరి పని తీరుకు అద్దం పడుతుంది గతంలో 1964లో దుకాణ సముదాయాల నిర్మాణాలు చట్ట విరుద్ధమని మున్సిపాలిటీ వారే నోటీసులు ఇచ్చి ఎటువంటి పోల్చివేతలు చేయకుండా తిరిగి మొన్నటికి మొన్న మున్సిపాలిటీ ఆస్తి అని తెలిసి కూడా 2019లో తిరిగి మంచాల రాజేశం పేరు మీద ఫైల్ నెంబర్ 3009/డబ్ల్యూ/2/2019/1125 ద్వారా ఇంటి అనుమతి కొరకు దరఖాస్తు 12 12 2019 న చేసుకోగా 29 1 2020 న పర్మిషన్ ఇవ్వడం అధికారుల అవినీతికి అర్థం పడుతుంది జగిత్యాల మున్సిపాలిటీ నిర్లక్ష్య ధోరణి వల్ల ఈరోజు 100 కోట్ల విలువ చేసే ప్రభుత్వ భూమిని ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లోకి వెళ్లి దానిని వారసులమని ఆస్తి పంపకాలు చేసుకొని అమ్మకాలు కూడా చేసుకుని ఉన్నటువంటి అక్రమ దారులు ప్రభుత్వ ఆస్తి పైన 100 కోట్లు సంపాదించుకుంటున్న చూస్తూ నిమ్మ ఉండటం మున్సిపాలిటీ వారు చేయటం వల్ల ప్రజలందరూ ముక్తకంఠంతో తిరిగి మున్సిపల్ వారు సాధనం చేసుకోవాలని ధర్నాలు రాస్తారోకోలు చేసే పరిస్థితి వచ్చింది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచన చాలా గొప్పది ఎందుకంటే హైదరాబాదులో హైడ్రా తీసుకువచ్చి ప్రభుత్వ స్థలాలను ఆక్రమించిన వారిని గుర్తించి తిరిగి ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకున్నట్లు జగిత్యాల పట్టణ పరిధిలో కూడా ఒక ఉన్నతాధికారిని నియమించి ప్రభుత్వ స్థలాలను ఆక్రమణకు గురైన వాటన్నింటిని తిరిగి ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవాలని జగిత్యాల పట్టణ ప్రజలందరి ఆకాంక్ష పైన తెలిపిన 100 కోట్ల ప్రభుత్వ భూమి గురించి పూర్తిస్థాయి విచారణ జరిపించి మున్సిపల్ ఆధీనంలోకి తీసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని జగిత్యాల పట్టణ ప్రజలందరి పక్షాన కోరుతూ ముఖ్యమంత్రి కి లేఖ రాసినట్లు 35వ వార్డు కౌన్సిలర్ హనుమాండ్ల జయశ్రీ తెలిపారు

# సేవా నిబద్ధత క్రమ శిక్షణతో పని చేయాలి...

### జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్



జగిత్యాల నవంబర్ 05 (వుదయం ప్రతినిధి) పదోన్నతి బదిలీపై జగిత్యాల జిల్లాకు వచ్చిన హెడ్ కానిస్టేబుళ్లు జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిసిన సిబ్బంది పదోన్నతి బదిలిలో బాగంగా నిజామాబాద్ అదిలాబాద్ జిల్లాల నుండి జగిత్యాల జిల్లా కు బదిలీ అయిన 11 మంది హెడ్ కానిస్టేబుళ్లు గురువారం జిల్లా పోలీస్ ప్రదాన కార్యాలయం లో జిల్లా ఎస్పి అశోక్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా ఎస్పీ సిబ్బందికి పదోన్నతి శుభాకాంక్షలు తెలియజేస్తూ పెరిగిన బాధ్యతను క్రమశిక్షణాయుతంగా నిర్వహిస్తూ ప్రజలలో పోలీస్ శాఖ పట్ల నమ్మకాన్ని గౌరవాన్ని పెంచే విధంగా విధులు నిర్వహించాలని సూచించారు

# నియోజకవర్గంలో బాధిత కుటుంబాలను పరామర్శ...

### కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు

కోరుట్ల నవంబర్ 06 (వుదయం ప్రతినిధి) కోరుట్ల నియోజకవర్గంలో వివిధ కారణాల వల్ల మరణించిన బాధిత కుటుంబాలను కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జుగాడి కృష్ణారావు గురువారం పరామర్శించారు కోరుట్ల పట్టణానికి చెందిన ఎల్లుట్ల కృష్ణ ఇటీవల వినాయక విగ్రహాల వద్ద జరిగిన విద్యుత్ ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ గురువారం మరణించాక ఆసుపత్రికి వెళ్లి మృతదేహానికి నివాళులర్పించి విద్యుత్ ఉన్నతాధికారులతో మాట్లాడి తగిన విధంగా కుటుంబానికి సహాయం చేయాలని కోరారు కోరుట్ల మండలంలోని జోగినపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షురాలు దూలూరి గంగరాజు రాజేశం అత్త దూలూరి నర్సవ్వ అనారోగ్యంతో మృతిచెందగా ఆ కుటుంబాన్ని పరామర్శించారు మల్లాపూర్ మండలంలోని సిరిపూర్ గ్రామానికి చెందిన సాదుల శేఖర్ మృతి చెందగా ఆ కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు ప్రభుత్వ అధికారులతో మాట్లాడి త్వరలో ఆపద్బంధు పథకం కింద ఆ కుటుంబానికి సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు ఇదే గ్రామానికి చెందిన ఎలేటి రాజారెడ్డి మృతిచెందగా ఆయన అంతిమయాత్రలో పాల్గొన్నారు నడికుడ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మీసాల లక్ష్మి ఇటీవల మృతి చెందగా ఆ కుటుంబాన్ని అలాగే ఇటీవల మృతి చెందిన నోముల రాజలింగం కుటుంబాన్ని పరామర్శించారు వీరితో పాటు మండలంలోని వాల్గొండ పాతదామరాజు పల్లి గ్రామాలలో వివిధ కారణాల వల్ల మృతి చెందిన వారి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు ఇట్టి పరామర్శలో జువ్వాడి కృష్ణారావు తో పాటు జువ్వాడి కాంగ్రెస్ పార్టీ నాయకులు పుప్పాల ప్రభాకర్ ఏలేటి మహిపాల్ రెడ్డి తేలు రాజ్ కుమార్ పూతవని శంకర్ మాజీ సర్పంచ్ ద్దులూరి నర్సింలు బిట్కు రాజు ముద్దం రాజేందర్ రెడ్డి ఎండి జమాల్ గడ్డం లేకపోతే రెడ్డి గడ్డం శ్రీధర్ రెడ్డి సోమ నాగార్జున రెడ్డి మిల్క రాజారెడ్డి గోసంగి బసవప్ప నారాయణ రెడ్డి ఏనుగు రాజారెడ్డి మైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు